# విష జ్వరమా...వికటించిందా..!

- బాలిక మృతిపై అధికారుల ఆరా
- విషమ పరిస్థితికి ముందు ఆర్ఎంపీ చికిత్స


నక్షత్రహాసిని (ఫైల్)

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 15: మండల కేంద్రంలో నివసిస్తున్న హుస్నాబాద్‌కు చెందిన మైదంశెట్టి మల్లికార్జున్–స్రవంతి దంపతుల కూతురు నక్షత్ర హాసిని(13) శనివారం మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె మృతికి కారణం విషజ్వరమా? ప్రైవేటు ఆర్ఎంపీ దవాఖానలో చికిత్స వికటించిందా? అనే దానిపై అధికారులు ఆరా తీస్తున్నారు. స్థానికులు అందించిన వివరాల ప్రకారం, నక్షత్ర హాసిని జ్వరం రావడంతో ఉదయం ఓ స్థానిక ఆర్ఎంపీ వద్ద చికిత్స తీసుకోగా సాయంత్రం వరకు తగ్గలేదు. సాయంత్రం మరోమారు అదే ఆర్ఎంపీ వద్ద చికిత్స తీసుకున్న క్రమంలో పరిస్థితి విషమించిందని, వెంటనే కారులో చికిత్స నిమిత్తం సిరిసిల్లకు తీసుకెళ్తుండగా కోమాలోకి వెళ్లే ఛాయలు కనిపించాయన్నారు. సిరిసిల్ల, కరీంనగర్ హాస్పిటల్‌లో వైద్యులెవ్వరూ భరోసానివ్వకపోవడంతో హైదరాబాద్‌లోని రెయిన్‌బో హాస్పిటల్‌కు తీసుకెళ్తుండగా రక్తంతో కూడిన వాంతి చేసుకున్నదని పేర్కొన్నారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందిందని తెలిపారు. దీంతో పోలీసులు ఆర్ఎంపీ వైద్యుడిని అదుపులోకి తీసుకుని వివరాలు సేకరించినట్లు ఆర్ఎంపీ అసోషియేషన్ సభ్యులు తెలిపారు. ఇటీవల మండల కేంద్రంలో ఓ 22 నెలల బాలుడు సైతం మృతి చెందగా నక్షత్ర హాసిని మృతికి కారణం విషజ్వరమా, చికిత్స వికటించిందా? అనే దానిపై స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కొందరు స్థాయికి మించిన చికిత్సలు అందించడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై వైద్యాధికారి శ్రవంతిని వివరణ కోరగా సోమవారం ఆర్ఎంపీ ఇచ్చిన చికిత్సపై విచారణ చేస్తామని ఇప్పటికే దీనిపై క్షేత్రస్థాయి సిబ్బందితో సమాచారం కూడా తీసుకున్నామని తెలిపారు.

# గణేశ్ మహరాజ్‌కీ జై

- ఘనంగా రాజన్న ఆలయంలోని గణనాథుని నిమజ్జనం


ఆలయ ధర్మగుండంలో గణనాథుని నిమజ్జనం చేస్తున్న భక్తులు



వేములవాడ టౌన్, సెప్టెంబర్ 15 :రాజన్న ఆలయంలో తొమ్మిది రోజులుగా విశేష పూజలందుకున్న గణనాథుడిని ఆదివారం రాత్రి ఆలయ అర్చకుల వేదమంత్రాల మధ్య ధర్మగుండంలో ఘనంగా నిమజ్జనం చేశారు. రాత్రి గణనాథునికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పెద్దసేవపై కూర్చుండబెట్టి పురవీధుల గుండా ఊరేగించారు. అనంతరం ఆలయ ధర్మగుండంలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, వేదపండితులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. కాగా, పట్టణంలోని ముదిరాజ్ వీధికి చెందిన ఒక బాలుడు బోలో గజానన మహరాజ్‌కీ జై అంటూ బొజ్జ గణపయ్యను గుడిచెరువులో నిమజ్జనం చేశాడు. తొమ్మిది రోజులు విశేషంగా పూజలు చేశానని ఈరోజు నిమజ్జనం చేస్తున్నానని ఎంతో భక్తితో చెప్పాడు.


రాజన్న ఆలయ ఎదుట గణనాథుడి శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

ముస్తాబాద్ సెప్టెంబర్ 15 : మండలంలోని కొన్ని గ్రామాల్లో విఘ్నేశ్వరుని నిమజ్జన శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. పోతుగల్ హన్‌మాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహంతో పాటు పలు సంఘాల నిర్వాహకులు వినాయక శోభాయాత్రను నిర్వహించి, విగ్రహాలను నిమజ్జనం చేశారు.

### పూర్ణాహుతితో ముగిసిన నవరాత్రోత్సవాలు

రాజన్న ఆలయంలో అర్చకుల వేదమంత్రాల మధ్య పూర్ణాహుతితో గణపతి నవరాత్రులు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఉదయం ఆలయంలోని మూలవిరాట్టు గణనాథునికి ఆలయ ఇన్‌చార్జి స్థానాచార్యులు నమిలకొండ ఉమేశ్ ఆధ్వర్యంలో అర్చకులు మహాభిషేకం, స్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో కొలువుదీరిన సిద్ధిబుద్ధి వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు చేసి, పూర్ణాహుతి నిర్వహించారు. ఇక్కడ ఆలయ ఈవో వినోద్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, ఆలయ ఏఈవో శ్రీనివాస్, పర్యవేక్షకులు తిరుపతిరావు, అర్చకులు, వేద పండితులు, భక్తులున్నారు.

### కరాటేలో విద్యార్థుల ప్రతిభ

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 15 : కరీంనగర్‌లోని బీఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన కరాటే పోటీల్లో మండల కేంద్రానికి చెందిన వాణీనికేతన్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల కరెస్పాండెంట్ తూంకుంట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్‌లో చొప్పరి హర్షిత్ ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్‌మెడల్ సాధించారన్నారు. సుధగోని పెద్దోళ్ల గణేశ్ సిల్వర్, చొప్పరి విఘ్నేశ్వర్ కాంస్య పతకం సాధించారన్నారు. మెడల్ సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ తూంకుంట శ్రీనిధి, కరాటే మాస్టర్ శరత్, ఉపాధ్యాయులు అభినందించారు.

### గణేశ్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

వేములవాడ టౌన్, సెప్టెంబర్ 15 : వేములవాడ పట్టణంలో సోమవారం నిర్వహించే గణపతి నిమజ్జన ఏర్పాట్లను బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ తో పాటు నాయకులు పరిశీలించారు. ఇక్కడ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బీజేపీ పట్టణాధ్యక్షుడు రేగుల సంతోష్‌బాబు, ఎస్సీమోర్చా జిల్లా అధ్యక్షుడు సంటి మహేశ్, నాయకులు పిన్నింటి హన్మాండ్లు, మనోజ్, శేఖర్, శ్రీకాంత్, రాహుల్, సత్యం, నర్సయ్య తదితరులున్నారు.

### అసభ్యకర పోస్టు చేసిన ఒకరిపై కేసు నమోదు

వీర్నపల్లి, సెప్టెంబర్15: గిరిజనులను కించపరిస్తూ వాట్సాప్ గ్రూప్‌లో అసభ్యకర పోస్టు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు తెలంగాణ రాష్ట్ర గోర్ గిరిపుత్రులు అనే వాట్సాప్ గ్రూప్‌లో వీర్నపల్లి మండల ప్రజలను నానాబూతులు తిడుతూ అసభ్యపదజాలంతో దూషిస్తూ వాయిస్ ఆడియో పోస్టు చేశాడు. తండాకు చెందిన భూక్యా బన్సీలాల్ ఇచ్చి ఫిర్యాదు మేరకు సదరు ఉపాధ్యాయుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ప్రజలను రెచ్చగొడుతూ అశాంతి ని రేకెత్తించేలా ఎవరు పాల్పడినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

### నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 15: వేములవాడ రూరల్ మండలంలో ప్రశాంతంగా నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మారుతి పేర్కొన్నారు. ఈ వారు మాట్లాడుతూ, వేములవాడ రూరల్ మండలంలోని 16 గ్రామాల్లో 96 వినాయకులున్నాయనీ, నేడు వినాయక నిమజ్జన కార్యక్రమాలు ఉన్నందున ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలన్నారు. మద్యం తాగి ఆగడాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వినాయక శోభాయాత్రకు పెద్దఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.

# ఎస్సారార్‌లో 26.12 టీఎంసీలు


బోయినపల్లి: కళకళలాడుతున్న శ్రీరాజరాజేశ్వర జలాశయం

బోయినపల్లి, సెప్టెంబర్ 15 : బోయినపల్లి మండలం మాన్వాడ శ్రీ రాజరాజేశ్వర జలాశయంలో ఆదివారం 26.12 టీఎంసీల నీటి నిలువ ఉన్నట్లు జలాశయం ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి వరద కాలువ ద్వారా 14,550 క్యూసెక్కులు రాగా, 6,550 క్యూసెక్కులు అవుట్ ఫ్లో ఉన్నట్లు తెలిపారు. జలాశయం సామర్థ్యం 27.54 టీఎంసీలకు 26.12 టీఎంసీల నీటినిలువ ఉన్నట్లు వారు తెలిపారు. రేపటి వరకు పూర్తి సామర్థ్యానికి చేరనున్నది.

### అన్నపూర్ణకు కొనసాగుతున్న కాళేశ్వరం జలాలు

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 15 : అనంతగిరి గ్రామ శివారులోని అన్నపూర్ణ ప్రాజెక్టుకు కాళేశ్వరం జలాలు ఆదివారం బాహుబలి మోటర్ల ద్వారా రోజుకు 6,440 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయడం కొనసాగుతున్నదని ఏఈ సమరసేన తెలిపారు. శ్రీ రాజరాజేశ్వర జలాశయం నుంచి గ్రావిటీ కెనాల్ ద్వారా తిప్పాపూర్ పంప్‌హౌస్‌లోకి గోదావరి జలాలు రాగా బాహుబలి మోటర్ల ద్వారా అన్నపూర్ణ లోకి ఎత్తిపోస్తున్నారు. ఈ ప్రాజెక్టులో 3.13 టీఎంసీ నీరు నిలువ ఉండగా సిద్దిపేట జిల్లాలోని రంగ నాయక సాగర్‌కు గ్రావిటీ కెనాల్ ద్వారా 6,600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.


అన్నపూర్ణలోకి వెళ్తున్న కాళేశ్వర జలాలు

## సాయుధ పోరాట వారోత్సవాలు


పట్టణంలో పుల్లయ్య స్మారక స్తూపం వద్ద గుమ్మి పుల్లయ్యకు నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

వేములవాడ , సెప్టెంబర్ 15 : భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పిలుపులో భాగంగా ఆదివారం వేములవాడ పట్టణంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ గుమ్మి పుల్లయ్య స్మారక స్తూపం వద్ద సీపీఐ జిల్లా కార్యదర్శి కడారి రాములు నివాళులర్పించి, మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని పేర్కొన్నారు. ఇక్కడ సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండి వేణు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆజ్జ, వేణు, కేవీ అనసూర్య, శాంతక్క, దుంద్రపెల్లి, రవీందర్, పోశెట్టి తదితరులున్నారు.

# వేములవాడలో నేడే గణపతి నిమజ్జనం

- పట్టణంలో ఏర్పాట్లు చేసిన అధికారులు
- 110 మంది బలగాలతో పోలీసు బందోబస్తు

వేములవాడ టౌన్, సెప్టెంబర్ 15 : వేములవాడ పట్టణంలో సోమవారం గణపతి నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించుకోవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వేములవాడ ఏఎస్పీ శేషాద్రినీ రెడ్డి తెలిపారు. వేములవాడలో వినాయక నిమజ్జనం ఎప్పుడూ ప్రత్యేకమే. ఇక్కడ 9 రోజులపాటు వినాయక ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈసారి కూడా పట్టణంలోని అన్ని వీధుల్లోనూ వినాయక మండపాలను ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో వినాయకుడిని పూజిస్తున్నారు. నేడు నిమజ్జనాన్ని ప్రశాంతంగా పూర్తిచేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. పట్టణంలో దాదాపు 300కి పైగా వినాయక విగ్రహాలు ఏర్పాటైనట్లు అధికారులు చెబుతున్నారు. అందుకు తగ్గట్టుగానే నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఎక్కువ శాతం చెరువు ప్రాంతంలోనే వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయనుండడంతో ఆ ప్రాంతంలో క్రేన్లను సిద్ధంగా ఉంచారు.


వేములవాడ చెరువులో నిమజ్జన ప్రాంతంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి కమిషనర్

### అధికారులకు సహకరించండి

పట్టణంలోని ప్రజలందరి సహకారంతో శాంతియుతంగా వినాయక నిమజ్జనాన్ని పూర్తి చేస్తామని వేములవాడ ఏఎస్పీ శేషాద్రినీ రెడ్డి అన్నారు. ముగ్గురు సీఐల పర్యవేక్షణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూస్తామన్నారు. అధికారులు సూచించిన రూట్లలోనే విగ్రహాలను ఊరేగించాలని కోరారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

-ఏఎస్పీ శేషాద్రినీ రెడ్డి

### అన్ని ఏర్పాట్లు చేశాం

గణేశ నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశాం. ఇప్పటికే చెరువు ప్రాంతంలో శుభ్రం చేసి బారికేడ్లు నిర్మించాం. లైటింగ్ ఏర్పాటు చేయించాం. దాదాపు రూ.12 లక్షల రూపాయల బడ్జెట్‌తో పనులు పూర్తి చేశాం. 3 క్రేన్లను, 12 మంది గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాం. ఊరేగింపు సాగేదారుల్లో గుంతలను పూడ్చి వేయిస్తున్నాం. పారిశుధ్య పనులు చేయిస్తున్నాం.

-మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి

### చెరువు కట్టపై ఏర్పాట్లు పూర్తి

గణనాథుడి నిమజ్జనం కోసం చెరువుకట్టపై అన్ని ఏర్పాట్లు చేశాం. నిమజ్జన శోభాయాత్ర మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుంది. చెరువుకట్టపై 3 క్రేన్లు, 12 మంది గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశాం. మున్సిపల్ సిబ్బంది 50 మంది అనుక్షణం నిమజ్జనం జరిగే చోట, ఇతర చోట్లా అటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. విద్యుద్దీపాలను అలంకరించాం.

-మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ సంపత్‌రెడ్డి

నమస్తే తెలంగాణ
CLASSIFIED
PLOTS FOR SALE
★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

## ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధిస్తాం


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

తెలంగాణ చౌక్, సెప్టెంబర్ 15: రానున్న రోజుల్లో ఉమ్మడి సర్వీస్ రూల్స్‌ను సాధిస్తామని పీఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శి గుండు లక్ష్మణ్ పేర్కొన్నారు. పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో పీఆర్టీయూ జిల్లాస్థాయి సర్వసభ్య సమావేశానికి హాజరై, మాట్లాడారు. మరోసారి జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన గన్నమనేని శ్రీనివాస్‌రావు, ఎడ్ల కిషన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలకు సంబంధించి పీఆర్టీయూ టీఎస్ కృషి చేస్తుందన్నారు. ఈ నెలలోనే రెండు డీఏలు సాధిస్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఇక్కడ జిల్లా బాధ్యులు మాడిశెట్టి మహేశ్, జక్కని నవీన్, సరోజ, షేక్‌బాబు, ప్రవీణ్‌కుమార్,లవణ్‌కుమార్, శ్రీనివాస్ తదితరులున్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ టౌన్ , సెప్టెంబర్ 15 : వేములవాడ రాజన్న ఆలయం ఆదివారం సెలవుదినం కావడంతో భక్తులతో రద్దీగా కనిపించింది. భక్తులు వేకువజామునుండే పవిత్ర స్నానాలు ఆచరించి, కల్యాణకట్టలో తమపిల్లలకు ఎంతో భక్తిశ్రద్ధలతో తలనీలాలను సమర్పించుకున్నారు. రాజన్నకు కోడెమొక్కు తీర్చుకున్నారు. ఆలయంలో భక్తులు క్యూలో ఆలయంలోనికి ప్రవేశించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో భక్తులు గండాదీపం, పల్లకీ సేవలు, కల్యాణాల మొక్కులు, సత్యనారాయణవ్రతాల మొక్కులు తీర్చుకున్నారు. రాజన్నను దాదాపు 15 వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు.


రాజన్న ఆలయ క్యూలో దర్శనం కోసం నిలబడ్డ భక్తులు

## రేషన్ డీలర్ల భర్తీ ప్రక్రియకు పరీక్షలు

కలెక్టరేట్, సెప్టెంబర్ 15 : జిల్లాలోని రేషన్ డీలర్ల భర్తీ ప్రక్రియకు ఆదివారం సిరిసిల్లలోని వివిధ పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. కాగా సిరిసిల్లలోని వివిధ పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించగా కుసుమ రామయ్య పాఠశాలలో 300కు 268 మంది హాజరుకాగా, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 300కు 283 మంది హాజరు కాగా, సిరిసిల్ల గీతానగర్‌లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 230కి 214 మంది హాజరయ్యారని అధికారులు వెల్లడించారు. మొత్తం 830 మందికి 765 మంది హాజరయ్యారని, 65 మంది గైర్హాజరయ్యారని రెవెన్యూ అధికారులు తెలిపారు.

# ప్రశాంతంగా నిమజ్జనం నిర్వహించుకోవాలి

- బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు


తెలంగాణ చౌక్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద పూజలు నిర్వహిస్తున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

వేములవాడ టౌన్, సెప్టెంబర్ 15: వేములవాడ పట్టణంలో సోమవారం జరిగే గణపతి నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. ఆదివారం పట్టణంలో తెలంగాణ చౌక్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకమండపంలో గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని మండప నిర్వాహకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇక్కడ కౌన్సిలర్లు సిరిగిరి చందు, గోలి మహేశ్, నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సీనియర్ నాయకులు న్యాలకొండ రాఘవరెడ్డి, వెంగళ శ్రీకాంత్‌గౌడ్, గొస్కుల రవి, నరాల దేవేందర్, కృపాల్, ప్రసాద్‌రావు, అనిల్‌కుమార్, ప్రేమ్‌చారి, శేఖర్, మైలారం రాము, దేవరాజు తదితరులు న్నారు.

చందుర్తి, సెప్టెంబర్ 15: వినాయక చవితి సందర్భంగా మండపాల్లో కొలువైన గణనాథుడు ఘనమైన పూజలు అందుకుంటున్నాడు. వినాయక మండపాల్లో కొలువుదీరిన గణపయ్యను భక్తులతో పాటు రాజకీయ నేతలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ కొమ్ము రమేశ్, మాజీ ఎంపీటీసీ దేవరాజు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, వేంకటేశ్వర యూత్ కమిటీ సభ్యులున్నారు.


ముస్తాబాద్ : శ్రీవేంకటేశ్వర ఆలయంలోని వినాయకునికి 101 నైవేద్యాలతో పూజలు చేస్తున్న ఆర్య వైశ్య సంఘం మహిళలు



చందుర్తి : కిష్టంపేట వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ కొమ్ము రమేశ్

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ


మానాలలో సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రుద్రంగి, సెప్టెంబర్ 15: మానాల, గిరిజనతండా గ్రామాల్లో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన 14 చెక్కులను బీఆర్ఎస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు ఆదివారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూ.3.25 లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందించామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాలోత్ రమణయ్య, నాయకులు నాయిని రాజేశం, జూల భూమయ్య, రాందాస్, గజన్‌లాల్, భూమానాయక్, రాజునాయక్, గ్రామ స్తులున్నారు.

## పలువురు ఇంజినీర్లకు సన్మానం


రాజన్న ఆలయ డీఈ మధు రఘునందన్ దంపతులకు సన్మానం

వేములవాడ, సెప్టెంబర్ 15 : ఇంజినీర్స్ డే సందర్భంగా వేములవాడ పట్టణంలోని పలువురు ఇంజినీర్లను ప్రముఖులు సన్మానించారు. రాజన్న ఆలయంలో డీఈగా విధులు నిర్వర్తిసున్న మధు రఘునందన్‌ను మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భగవంతరావు నగర్‌కు చెందిన ఒక గణపతి మండపంలో ఘనంగా సన్మానించారు. తోట దేవరాజ్, ఆయాచితుల సాయివినీత్‌తోపాటు పలువురు ఇంజినీర్లను ఘనంగా సన్మానించారు. ఇక్కడ మధు మహేశ్, గర్శకుర్తి వెంకటేశ్వర్లు, మహేశ్, బుడెంగారి వెంకన్న, లచ్చన్న తదితరులున్నారు.

# పల్లె దవాఖానాలపై పట్టింపేది?

- తంగళ్లపల్లి,తాడూరులలో ఖాళీగా పల్లె దవాఖానలు
- పూర్తై ఏడాదైనా ప్రారంభించని వైనం

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 15: తంగళ్లపల్లి మండలంలో పల్లె దవాఖానలను ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదు. కేసీఆర్ సర్కార్ హయాంలో మాజీ మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో గ్రామాల ప్రజలకు అందుబాటులో, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పల్లె దవాఖానలను మంజూరు చేసి, రూ.20 లక్షలు వెచ్చించి ఒక్కో భవనం నిర్మాణం చేసింది. తంగళ్లపల్లి, తాడూరులలో ఏడాది క్రితమే పూర్తి చేసింది. అప్పుడు అసెంబ్లీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రారంభోత్సవం జరుపుకులేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి రావడంతో పల్లె దవాఖానలను పట్టించుకోవడం లేదు. అధికారంలోకి వచ్చి పది నెలలైనా ఇప్పటికే పల్లె దవాఖానలు ప్రారంభించుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ప్రభుత్వం, కలెక్టర్ స్పందించి, పల్లె దవాఖానలను ప్రారంభించి, పల్లె ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని తంగళ్లపల్లి, తాడూరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



తంగళ్లపల్లిలోని ప్రారంభోత్సం కాని పల్లె దవాఖాన



తాడూరులోని పల్లె దవాఖాన